ప్రకాశం జిల్లా తేది:26.03.2024

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలే లక్ష్యం... ఓటర్లకు స్వేచ్ఛాయుత వాతావరణం కలిగించడమే ధ్యేయం: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపియస్ గారు**

**426 ఎలక్టోరల్ అఫెండర్లు , 887 రౌడీ షీటర్లు బైండోవర్**

**సమస్యాత్మక/ అతి సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలతో కవాతు**

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రజలకు అవగాహన కల్పిస్తూ సమావేశాలను నిర్వహణ**

**గ్రామాల్లో ఎలాంటి గొడవలు, అల్లర్లు తలెత్తకుండా ప్రణాళికాబద్ధమైన ముందస్తు చర్యలు**

**జిల్లాలోని 18 ముఖ్యమైన చెక్ పోస్టులు వద్ద నిరంతర తనిఖీలు**

**ఇప్పటి వరకు రూ:1,79,95,000/- నగదు, 214 గ్రా.ల బంగారం, 1872 లీటర్ల అక్రమ మద్యం, 80.3 గ్రాముల మాదకద్రవ్యాలతో పాటు 40 కేజీల పాంగోలిన్ జంతు పొలుసులు సీజ్**

**ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు: జిల్లా ఎస్పీ గారు**

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఇప్పటివరకు సార్వత్రిక ఎన్నికల గురించి తీసుకున్న చర్యలను గురించి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గారు ఒక ప్రకటనలో వివరించారు.

రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా మరియు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటలో పూర్తిస్థాయి సంసిద్ధంగా ఉందన్నారు. దీనిలో భాగంగా గత ఎలక్షన్ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న వారందరిని బైండోవర్ చేయడం జరిగిందని, 426 మందిని ఇప్పటికే బైండోవర్ చేయటం జరిగిందని, మిగిలిన వారిని కూడా త్వరితగతిన బైండోవర్ చెయ్యమని జిల్లాలోని పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగింది.

ప్రస్తుతం జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో 1031 రౌడీ షీటర్ల 887 మందిని సెక్యూరిటీ సెక్షన్ల కింద బైండోవర్ చేయగా, మిగిలిన 144 మంది రౌడీ షీటర్లపై బైండోవర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిను చేసేందుకు రోజువారీ సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది.

ఎలక్టోరల్ అఫెండర్లు చెడు నడత కలిగిన వ్యక్తులు/రౌడీ షీటర్లను బైండోవర్ చేయడంతో పాటు వారి కదలిక పై కూడా నిరంతర నిఘా ఉంచడం జరిగిందన్నారు. ఇతర జిల్లాల నుండి ఎవరైనా క్రొత్త/అనుమానాస్పద/రౌడీ షీటర్లు జిల్లాలోకి వస్తే ఆయా జిల్లాల పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని వారిపై కూడా పూర్తిస్థాయిలో నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. బైండోవర్ షరతులను ఉల్లంఘిస్తే ఐపిసి సెక్షన్ల ప్రకారం వారిపై పోలీసులు తీసుకునే చర్యల గురించి రౌడీ షీటర్లందరికీ క్షుణ్ణంగా వివరించి కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

జిల్లాలోని ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్లు, ప్రధాన జంక్షన్లలో 18 ముఖ్యమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేయబడ్డాయి. చెక్ పోస్ట్లు బాధ్యతాయుతమైన ఇంచార్జ్ల పర్యవేక్షణలో తగినంత మంది సిబ్బందితో అక్రమ మద్యం, నగదు, మాదక ద్రవ్యాలు, విలువైన లోహాలు, ఉచిత పంపిణీ సామాగ్రి వంటి వాటిపై నిరంతర తనిఖీలు నిర్వహించబతున్నాయని, ఇప్పటి వరకు రూ:1,79,95,000/- నగదు, 214 గ్రాముల బంగారం మరియు 1872 లీటర్ల అక్రమ మద్యం, 80.3 గ్రాముల మాదకద్రవ్యాలతో పాటు 40 కేజీల పాంగోలిన్ జంతువుకు చెందిన పొలుసులు (హాంక్స్ వంటి జంతువుల ఉత్పత్తి మొదలైనవి) వాహన తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నామన్నారు.

జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మరియు సజావుగా ఎన్నికల నిర్వహణకు భరోసా కల్పిస్తూ ప్రజల్లో పూర్తిస్థాయిలో నమ్మకమును ఏర్పరచడంలో భాగంగా కేంద్ర సాయుధ పోలీస్ బలగాలలతో (CAPF) అన్ని సమస్యాత్మక/అతి సమస్యాత్మక గ్రామాల్లో కవాతు చేయడంతో పాటు, అన్ని స్థాయిల పోలీస్ అధికారులు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సందర్శించడం, గ్రామాల్లోని ప్రజానీకంతో మమేకమై అక్కడ నెలకొన్న తాజా పరిస్థితులను అధ్యయనం చేసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులు ఇతర శాఖల అధికారులు సమావేశాలను నిర్వహించి ఎలాంటి గొడవలు, అల్లర్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

అన్ని రాజకీయ పార్టీలు ర్యాలీలు, సభలు మరియు సమావేశాలు నిర్వహించటానికి ముందస్తు సంబంధిత శాఖల ద్వారా పర్మిషన్ తీసుకోవాలని, పర్మిషన్ లేకుండా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి అనుగుణంగా వ్యవహరించాలన్నారు. ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, (లేదా) పోలీస్ డయల్ 112 ద్వారా (లేదా) స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.

